# సజావుగా ఓటేశారు

- నియోజకవర్గంలో ఎలాంటిసమ స్యలుత లెత్తకుండా పోలింగ్ ◆ ఎన్నికలక మిషన్‌ఆ దేశానుసారంగాఅధి కారులవి ధులు
- వృద్ధులకువీ ల్‌చైర్‌ఉన్న ష్టటికీసహా యకులులే కలవ స్థలు ◆ వనపర్తిమ ండలంలో 60.2 శాతం ఓటింగ్ నమోదు



వనపర్తి ఎంపీపీఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటేసేందుకు వేచి ఉన్న ఓటర్లు

వనపర్తి రూరల్, నవంబర్ 30: శాసనసభ ఎన్నికల్లో భాగంగా వనపర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఓటర్లు సజావుగా ఓటేశారు. మధ్యాహ్నం 30శాతం ఓటింగ్ నమోదు కావడంతో కొంత కార్యకర్తలకు నిరుత్సాహం కలిగించినప్పటికీ తర్వాత రెండు గంటల వ్యవధిలో అమాంతంగా 20శాతం ఓటింగ్ నమోదైంది. ఎన్నికల నియామవళిని తుచా తప్పకుండా అధికారులు విధులు సక్రమంగా నిర్వర్తించారు. ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికిప్పుడు ఓటింగ్ సరళిని అందిచారు. అలాగే అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. మండలంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఓటింగ్ జరిగింది. అన్నిశాఖల సమన్వయంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సాఫీగా సాగాయి. మండలంలో 26 పంచాయతీల్లో 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నడిచిన ఓటింగ్ 60.2 శాతం నమోదైనట్లు అధికారలు వెల్లడించారు.

### అందరిలో ఎగ్జిట్‌పోల్ ఉత్కంఠ!

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల నాడిపై ప్రతిపక్షాలకు అంతుచిక్కడంలేదు. సాయంత్రం వరకు బీఆర్‌ఎస్ మినహాయిస్తే అన్నిపార్టీల వారికి తీవ్ర ఉత్కంఠగా అభ్యర్థులు, పార్టీల కార్యకర్తలు ఎగ్జిట్‌పోల్స్ గురించి గ్రామాల్లో చర్చమొదలైంది. ఓటర్ల నాడి తెలిసిన బీఆర్‌ఎస్ శ్రేణులు తప్పా మిగతా పార్టీల నాయకులకు తలనొప్పిగా మారిందంటున్నారు మేధావులు, రాజకీయ విశ్లేషకులు. మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు 144సెక్షన్‌కు అనుకుణంగా నడుచుకున్నారు. ఎలాంటి దూకుడు, ప్రచారార్భాటాలు లేకుండా బీఆర్‌ఎస్ నాయకులు గెలుపు తథ్యం అంటూ పలువురితో చర్చ పెట్టారు.



వీల్ చైర్‌పై వికలాంగుడిని కేంద్రంలోకి తీసుకొస్తున్న సహాయకుడు

### ఖిల్లాలో పోలింగ్ ప్రశాంతం

ఖిల్లాఘణపురం, నవంబర్ 30: మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 44 పోలింగ్ బూత్‌లకుగానూ 33,459మంది ఓటర్లు ఉండగా హైదరాబాద్, మహారాష్ట్ర, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చి ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఉదయం7 గంటలకే ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5గంటలకే పూర్తిచేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. యువకులు, వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, పురుషులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలోని సోలీపూర్, మానాజీపేట, ఖిల్లాఘణపురం పోలింగ్ కేంద్రాలను వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, ఆర్డీవో పద్మావతి పరిశీలించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును విధిగా, బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు.



స్టాండ్ సహాయంతో కేంద్రంలోకి వస్తున్న సహాయకుడు

### ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

పెద్దమందడి, నవంబర్ 30: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల అధికారులు తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7గంటల నుంచే పోలింగ్ ప్రారంభం కావడంతో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు భారీగా తరలివచ్చి ఓటేశారు. సాయంత్రం 5గంటలకు పోలింగ్ సమయం ముగియడంతో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, గొడవలకు తావివ్వకుండా పోలీస్ బందోబస్త్ పటిష్టంగా నిర్వహించారు. నూతనంగా ఓటుహక్కును వినియోగించుకున్న యువకులు ఓటు వేసిన వేలును చూపిస్తూ సెల్ఫీలు దిగారు. అదేవిధంగా వికలాంగులకు ప్రత్యేక వీల్ చైర్స్ ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాలలోకి తీసుకెళ్లి ఓటు వేసేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎన్నికల నిర్వాహకులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, నవంబర్ 30: మండలంలో గురువారం శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో ఎటువంటి అవాంచనీయ ఘటనలకు తావివ్వకుండా అధికారులు చేపట్టిన చర్యలు సఫలమయ్యాయి. మొత్తం 44 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7గంటల నుంచే ఓటర్ల హడావిడి కనిపించింది. సాయంత్రం చివరి సమయం వరకు ఓటర్లు క్యూలైన్లలో కనిపించారు. మహిళలు, వృద్ధులు పెద్దఎత్తున ఓట్లు వేశారు. వలుస వెళ్లిన కుటుంబాలు వ్యయప్రయాసల కోర్చి వచ్చి ఓటేశారు. ముఖ్యంగా హైదరాబాదు నుంచి వేలాది మంది వచ్చి ఓటింగులో పాల్గొన్నారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కుమార్తె తేజస్విని పలు గ్రామాల్లో పర్యటించి ఓటింగు సరళిని పరిశీలించారు. బీఆర్‌ఎస్ నాయకులు కూడా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కనిపించారు.



వీల్ చైర్‌పై వృద్ధురాలిని కేంద్రంలోకి తీసుకొస్తున్న సహాయకుడు

### శ్రీరంగాపురంలో 80.66శాతం పోలింగ్

శ్రీరంగాపురం, నవంబర్ 30: మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ 40శాతంగా మందకొడిగా కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత వేగం పుంజుకుని ఓటర్లు పోలింగ్ స్టేషన్ వైపు బారులు తీరారు. వలస వెళ్లిన కార్మికులు, హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేస్తున్నవారు భారీ సంఖ్యలో స్వగ్రామాలకు చేరుకొని ఓటుహక్కును వినియోగించుకున్నారు. కొన్నిచోట్ల ఎన్నికల కమిషన్ మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో ఓటర్లు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 5గంటల కన్న ముందు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లను లోపలికి అనుమతించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది తాళం వేశారు. సాయంత్రం 5గంటల తర్వాత మండలంలో 80.66 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎన్నికలు ముగిసిన అనంతరం ఈవీఎంలు, వీవీ ప్యాడ్ మిషన్లను కట్టుదిట్టమైన భద్రతతో వనపర్తికి తరలించారు.



నూతనంగా ఓటు వేసి సెల్ఫీలు దిగుతున్న యువకులు



ఖిల్లా: ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులుదీరిన ఓటర్లు



జిల్లాకేంద్రంలో ఓటు వేసేందుకు బారులుదీరిన మహిళా ఓటర్లు



పెబ్బేరులో ఓట్లు వేయడానికి లైన్‌లో నిలబడిన ఓటర్లు



జిల్లాకేంద్రంలో ఓట్లు వేయడానికి వేచి ఉన్న మహిళా ఓటర్లు



జిల్లాకేంద్రంలో ఓట్లు వేయడానికి వేచి ఉన్న ఓటర్లు



శ్రీరంగాపురంలో ఓట్లు వేయడానికి లైన్‌లో నిలబడిన ఓటర్లు